

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

# కేంద్రం నుండి వేల కోట్ల నిధులు తెచ్చిన ఘనత చంద్రబాబుదే

## జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి



**బుచ్చి జులై 24 ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వం వచ్చిన 2 నెలలోనే 15 వేల కోట్లు నిధులు రాష్ట్రానికి తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కిందని జిల్లా టిడిపి రైతు సంఘం అధ్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి ప్రశంసించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు కేవలం రాష్ట్రానికి 15 వేల కోట్లు తీసుకొని రావడంతోపాటు పోలవరం పూర్తి చేసేందుకు పూర్తి స్దాయిలో కేంద్రం నుండి నిధులను సమకూర్చే విధంగా హామి ఇప్పించడం అద్బుతమని అన్నారు. కేంద్ర ఆర్ధిక శాఖా మంత్రి నిర్మలాసీతారామన్ అమరావతి అభివృద్ధికి నిధులు కేటాయించడం, రాయలసీమ, ఉత్తరాంధ్ర, ప్రకాశం జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజి ,పారిశ్రామికాభివృద్ధికి హైదరాబాద్, బెంగుళూరు పారిశ్రామిక కారిడార్‌లో నోడలకు ప్రత్యేక ప్రాకేజి ప్రకటించడం హర్షించదగ్గ విషయమన్నారు. నీరు, విద్యుత్, రైల్వే ,రోడ్లు, ప్రాజక్టులకు ప్రత్యేక నిదులు కేటాయింపు, విభజన చట్టంలో హామిలు అమలు, పూర్వోదయ పధకం ద్వారా ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక ప్రాకేజి ప్రకటించడం అభినందనీయమని ఆయన ప్రశంసించారు. పోలవరం ,అమరావతి పూర్తి అయితే ఆంధ్రరాష్ట్రం అభివృద్ధిలో అగ్రగామి అవుతుందని అన్నారు. ఈ సందర్బంగా ఆయన ప్రధానమంత్రి నరేంద్రమోడికి, కేంద్ర ఆర్ధిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్‌కి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్‌కి ప్రత్యేకంగా రైతుల తరపున ధన్యవాదాలు తెలిపారు. అలాగే జిల్లా అభివృద్ధికి ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కృషి, అసెంబ్లీలో మొట్టమొదటి సారిగా తన గళం వినిపించిన కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో వీపిఆర్ భేటీ



**నెల్లూరు, జులై 24, ప్రభాతవార్త – వైద్యం** నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిశారు. ముందుగా కేంద్ర మం త్రిని కలిసిన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆయనను శాలువాతో ఘనంగా సత్కరిం చారు. అనంతరం ఆయనతో భేటీ అయి నెల్లూరు జిల్లా పరిధిలో జాతీయ రహదారుల అభి వృద్ధికి సంబంధించిన అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. జాతీయ రహదారుల పెండింగ్ పనులు, నిర్మించా ల్సి న ఫ్లైఓవర్లు, జాతీయ రహదారుల విస్తరణకు సంబంధించి నితిన్ గడ్కరీతో చర్చించారు. ఇందుకు సంబం ధించి రిప్రజెంటేషన్‌ను ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆయనకు అందించారు. వీటిపై కూలంకషంగా చర్చించిన కేంద్ర మంత్రి ఆయా అంశాలపై తప్పకుండా దృష్టి సారించి పూర్తి చేస్తామని తెలిపారు.

## కేంద్ర మంత్రి గోయల్‌తో భేటీ అయిన విపిఆర్



**నెల్లూరు, జులై 24, ప్రభాతవార్త – వైద్యం** నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభా కర్ రెడ్డి కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖ మం త్రి పియూష్ గోయల్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. బుధవారం ఢిల్లీలోని మంత్రి ఛాంబర్‌కు చేరుకున్న ఎంపీ కేంద్రమంత్రిని సత్కరించి ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్ అసోసియేషన్ ప్రతిని ధులు అందించిన వినతిపత్రాన్ని మంత్రికి అంద జేశారు. బియ్యం ఎగుమతుల పై నిషేధాన్ని వెంటనే తొలగించాలని వారు అందులో పేర్కొ న్నారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొం టున్న సమస్యలను కేంద్ర మంత్రి పియూష్ గోయల్ దృష్టికి తెచ్చారు. 2023 నాటికి బియ్యం ఉత్పత్తి 135 ఎంటికి చేరుకోగా, వినియోగం 109 ఎంటి ఉందన్నారు. గత కొన్ని సంవత్సరాల్లో 15 మిలియన్ టన్నులకు పైగా బాస్మతి రకంకాని బియ్యం ఎగుమతులకు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఇటీ వల సంవత్సరాల్లో 15 మిలియన్ టన్నులకు పైగా బాస్మతి రకంకాని బియ్యం ఎగుమతులకు అందు బాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఇటీవలి సంవత్సరాలలో తెలంగాణలో గమనించిన విధంగా బియ్యం ఉత్పత్తి నిరంతరం పెరుగుతోందని, ఇది 2018 – 19లో 66.7 లక్షల టన్నుల నుంచి 76 లక్షల టన్నులకు పెంచింది. 2023 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో 4.40 మిలియన్ టన్నుల మిగులు నిల్వ ఉంది. ఇవి భారీ బియ్యం ఉత్పత్తి, ఎగుమతులకు అవకాశాలను సూచిస్తాయని, ఆఫ్రికా, ఆసియా, గల్ఫ్‌లో భారతీయ బియ్యానికి భారీ డిమాండ్ ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడులో ఉత్పత్తి చేయబడిన బాస్మతీయేతర బియ్యాన్ని గల్ఫ్, యుఎస్ఏ, ఈయు, తూర్పు ఆసియా కౌంటీలలోని ఎన్ఆర్ఐలు ఇష్టపడతారని చెప్పారు. గత 15 సంవత్సరాలుగా భారతీయ ఎగుమతిదారులు బ్రాండ్ ఇమేజ్‌తో సహా మార్కెట్ కనెక్టివిటీని ఏర్పాటు చేసుకున్నారన్నారు. కాబట్టి బియ్యం ఎగుమతులపై నిషేధాన్ని వెంటనే ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు.

## డిగ్రీ సెమిష్టర్ ఫలితాల్లో యూనివర్శిటీ టాపర్లుగా కృష్ణచైతన్య విద్యార్ధులు



**నెల్లూరు, జులై23 ప్రభాతవార్త-విద్య** విక్రమసింహపురి యూనివర్శిటీ విడుదల చేసిన డిగ్రీ ఐదవ సెమిష్టర్ ఫలితాల్లో నగరంలోని స్ధానిక కృష్ణచైతన్య డిగ్రీ కళాశాల విద్యార్ధులు అన్నీ విభాగాల్లో యూనివర్శిటీ ప్రధమస్ధానాన్ని సాధించి సత్తా చాటారు. బిఎస్సీ విభాగంలో జి.హర్షిత 99.2శాతంతో యూనివర్శిటీ టాపర్‌గా నిలువగా జి. శ్రీలక్ష్మి, షేక్.కరిష్మ, ఎ.పల్లవి, పి.విజయలక్ష్మి, ఎం.సౌజన్యలక్ష్మి, ఎం.మహేశ్వరిలు 99శాతం సాధించి ద్వితీయ స్ధానాన్ని కైవశం చేసుకున్నారు. అలాగే షేక్.ఆషేశ, షేక్.జుల్ఫసుమయ, డి.పింకి చౌదరి, ఎండి.యుజిల్ప, ఎ. శ్రావ్య, బి.సాయిశ్రీజ, ఎండి.కరిష్మా, పి.అఖిలా ,షేక్.కరిష్మాలు 98శాతంతో తృతీయ స్ధానాన్ని కైవశం చేసుకున్నారు. బిసిఏ విభాగంలో వి.హర్షిని 99శాతంతో యూనివర్శిటీ టాపర్‌గా నిలువగా వి.సాయిహర్షిత, ఎన్.కావ్యలు 98శాతం, కె.శివకీర్తి, కె.అమృతలు 97శాతం , సిహెచ్.ప్రత్యూష.కె.తేజస్వి, వికిసితసాయి, కె.మానస 96శాతం, బి.లలిత, జి.రేవతి, పివి.ఎస్.సాయి లాస్య, పి.సత్యపూజిత95శాతం మార్కులతో ఉత్తమ ప్రతిభ కనపరిచారు. బిఎస్సీ లైఫ్‌సైన్స్‌లో ఎస్.యశ్వంత్ 99శాతంతో యూనివర్శిటీ టాపర్‌గా నిలువగా షేక్.సుమయ98శాతం, ఎం.తేజస్విని97శాతం సాధించారు. బిబిఏ విభాగంలో ఎం.లక్ష్మీప్రియ92శాతంతో యూనివర్శిటీ టాపర్‌గా నిలువగా కే.సుష్మిత91శాతం, ఎస్‌కె.యాసిన్, డి.సూర్యవేణి, టి.హారికలు 90శాతం మార్కులతో ప్రతిభ కనపరిచారు. బికాం విభాగంలో కె.భాగ్యలక్ష్మి 94శాతం మార్కులతో యూనివర్శిటీ టాపర్‌గా నిలువగా సిహెచ్.మోక్షిత, డి.మేగవర్షిని91శాతం, ఎ.జగదీష్, డిసోని, షేక్.నీలోఫర్90శాతం సాధించి యూనివర్శిటీ స్ధాయిలో ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్బంగా రా ్యంకర్లకు బుధవారం స్ధానిక కళాశాలలో అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా విద్యాసంస్ధల డైరెక్టర్స్ ఆర్‌వి.కృష్ణారెడ్డి, పి.రాణా ప్రమోద్‌రెడ్డిలు పాల్గొని మాట్లాడారు. తమ కళాశాల విద్యార్ధులు అన్నీ విభాగాల్లో ఉత్తమంగా నిలువటం సంతోషంగా ఉందన్నారు. 9మంది విద్యార్ధులు 99శాతంకుపైగా మార్కులు సాధించటం గర్వకారణమన్నారు. 21మంది విద్యార్ధులు 98శాతంకు పైగా, 152మంది విద్యార్ధులు 95శాతంకు పైగా మార్కులు సాధించి సత్తా చాటారని తెలిపారు. అలాగే గణితంలో 257మంది, స్టాటిస్టిక్స్‌లో 144మంది, అకౌంట్స్‌లో 28మంది, ఫిజిక్స్‌లో 34మంది, కెమిస్ట్రీలో 8మంది, ఫుడ్‌టెక్‌లో 5మంది బయోటెక్‌లో 4మంది విద్యార్ధులు నూటికి నూరుశాతం మార్కులు సాధించి చరిత్ర తిరగరాశారన్నారు. ఇంతటి విజయాలు సాధించేందుకు కృషిచేసిన అందరికి వారు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ర్యాంకులు సాధించిన విద్యార్ధులకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్.బి.సుధారాణి, అడ్మిన్ డీన్.సి.రామాంజనేయులు రెడ్డి, ప్రిన్సిపాల్ ఎన్.నాగయ్య, వైస్ ప్రిని ్సపాల్స్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటరీకరణకు జిల్లా ప్రణాళిక సిద్ధం



**నెల్లూరు అర్బన్, జులై 24, ప్రభాతవార్త** జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో కంప్యూటరీకరణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ సహకారశాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ ఛాంబర్‌లో బుధవారం జరిగింది. పిఏసిఎస్‌ల సామర్ధ్యం, పారదర్శకత పెంపొందించడానికి కేంద్ర ప్రభుత్వం జిల్లాలో 78 పిఏసిఎస్‌లను నాబార్డు జాతీయ సాఫ్ట్ వేర్ నెట్ వర్కుకు అనుసంధానం చేసిందని, అందువల్ల కంప్యూటరీకరణ వేగవంతం చేయ్యాలని సూచించారు. జిల్లాలో 54 పిఏసిఎస్‌లలో 203236 మెంబర్‌షిప్‌లు, 25914 రికార్డులు అప్ లోడ్ చేయడం జరిగిందన్నారు. మిగిలి నవి కూడా సెప్టెంబరులోగా పూర్తి చేయా లన్నారు. జిల్లాలో కొత్తగా మల్టీపర్పస్ డెయిరీ, సహకార, మత్స్య సహకార సం ఘాల కంప్యూటరీకరణకు జిల్లా ప్రణాళిక సిద్ధం చేసి ప్రణాళిక అమలుకు లబ్ధిదారు లకు అవసరమైన సహకారం అందించాలన్నారు. సహకార రంగంలో వికేంద్రీకృత ధాన్యం నిల్వ కేంద్రాల నిర్మాణానికి జిల్లాలో కోవూరు మండలం పడుగుపాడు పిఏసిఎస్ పైలట్ ప్రాజెక్టు ఎంపిక కోసం సొసైటీ కమిటీ రిజల్యూషన్ చేసి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. దీనిలో వ్యవసాయ మౌళిక సదుపాయాలైన గోడౌన్‌లు, కస్టమ్ హైరింగ్ సెంటర్లు, ప్రాసెసింగ్ యూనిట్లు, చౌకధర దుకాణాలు, కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల క్రింద ఒక చోట ఏర్పాటు చేయడం జరుగుతుందని, పిఏసిఎస్‌ల ఆర్ధిక కార్యకలాపాలు, ఉపాధి అవకాశాలు కల్పించడానికి గ్రామీణ ప్రాంతాలలో ఎల్‌పిజి పంపిణీ, పెట్రోల్ పంపులు అవుట్‌లెట్ల ఏర్పాటు కోసం ఐదు పిఏసిఎస్‌లను గుర్తించడం జరిగిందని వాటి ఏర్పాటుకు అన్ని లైసెన్సులు పొంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మరో 5 పిఏసిఎస్‌లలో పిఎం జన ఔషధి కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. జేసి సేధుమాధవన్, డిసిఓ గుర్రప్ప, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, మత్స్య శాఖ జెడి నాగేశ్వర రావు, పశు సంవర్ధక శాఖజెడి కోటేశ్వర రావు, డిపిఓ సుస్మిత, నాబార్డు సహకార బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# శాకాంబరి అలంకారంలో నాగవరపమ్మ



**కోవూరు జూలై 24 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న గ్రామదేవత నాగవరపమ్మ దేవ స్థానంలో ఆషాఢమాస బుధ వారం పర్వదినం సందర్భంగా ప్రాత: కాల మునే అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వ నాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూ జలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని అమ్మవారు శాకాంబరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారికి దర్శించు కుని తీర్థప్రసాదాలు స్వీక రించారు. రుత్వికులు సుబ్బయ్య స్వామి, వంశీ స్వామి, శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను



**నెల్లూరు కార్పొరేషన్, జులై 24, ప్రభాత వార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధి లోని ప్రజలందరికీ అన్ని వేళలా అందు బాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తానని నూతన కమిషనర్ మల్లవరపు సూర్య తేజ తెలియజేశారు నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ గా బుధవారం ఉదయం ఆయన కార్పొరేషన్ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్బంగా నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారుల సమక్షంలో పూర్ణ కుంభంతో వేదపండితులు స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కమిషనర్ మాట్లాడుతూ పారదర్శకంగా పాలన అందించేందుకు కృషి చేస్తానని .ప్రజలనుంచి ప్రతిరోజూ అర్జీలు స్వీకరిస్తానని తెలిపారు. నగరపాలక సంస్థ నిర్దేశించిన గడువులోపు పనులన్నీ పూర్తయ్యేలా పర్యవేక్షిస్తానని నూతన కమిషనర్ తెలిపారు. నగరపాలక సంస్థ అన్ని విభాగాలతో సమీక్షలె నిర్వహించి నగరాభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేస్తామని కమిషనర్ తెలిపారు. మంచినీరు రోడ్లు, పారిశుధ్యం తదితర అంశాలపై ప్రణాళికబద్ధంగా చర్యలు చేపడతామని కమిషనర్ వివరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్‌ను నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది కలుసుకుని పుష్ప గుచ్చాలతో శుభాకాంక్షలు తెలియజేశారు.

# హెల్త్ ఆఫీసర్‌గా భాధ్యతలు స్వీకరించిన డాక్టర్ చల్లా చైతన్య



**నెల్లూరు కార్పొరేషన్, జులై 24, ప్ర భాత వార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్‌గా నూతనముగా నియమించ బడిన డాక్టర్. చల్లా చైతన్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు .కమిషనర్ సూర్యతేజను పుష్పగుచ్ఛంతో మర్యాద పూర్వకముగా కలిశారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు అర్బన్, జులై 24, ప్రభాతవార్త** నెల్లూ రుజిల్లాకి నూతనంగా బాధ్యతలు తీసుకున్న మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ బుధ వారం జిల్లా కలెక్టర్ ఓఆనంద్‌ను, కలెక్టర్ కార్యాలయం లోని కలెక్టర్ క్యాబిన్‌లో మ ర్యాదపూర్వ్వకంగా కలిశారు. కలెక్టర్ ఓ ఆనంద్ కమిషనర్ బాధ్యతలు తీసుకున్నందున శుభాకాంక్షలు తెలియ జేశారు.

## జిల్లా ఎస్పిని కలిసిన నగర కమిషనర్



**నెల్లూరు క్రైం, జులై 24, ప్రభాతవార్త** నెల్లూరు నగర మున్సిపల్ కమిషనర్‌గా బుధవారం బాధ్యతలు స్వీకరించిన మల్లవరపు సూర్య తేజ జిల్లా ఎస్పి జి. కృష్ణకాంత్‌ని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్‌కు ఎస్పి తన శుభాకాంక్షలు తెలిపారు.

## సంగం లో ఇసుక రీచ్‌ని పరిశీలించిన ఇరిగేషన్ ఎస్ఇ



సంగం జులై 24 ప్రభాత వార్త సంగం లోని ఇసుక రీచ్‌ని ఇరిగేషన్ ఎస్ఇ కృష్ణమోహా న్, మైనింగ్ అధికారులు పరి శీ లించారు. ప్రభుత్వం నూతన ఇసుక విధానం అమలు చేస్తు న్న నేపద్యంలో రీచ్ వద్ద వస తులను వారు పరిశీలించారు. డిసిల్టింగ్ విధానంలో ఇసుక తవ్వకాలు జరిపికేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్ఇ తెలిపారు. వర్షాకాలంలో సైతం ఇసుక కొరత తలెత్తకుండా డ్రెడ్జింగ్ విధానంలో ఇసుక తీసేందుకు సాద్యాసాధ్యాలు పరిశీలిస్తున్నట్లు ఆయన వివరించారు. జిల్లాలో నెల్లూరు, సూరాయపాళెం, సంగం రీచ్‌లలో ఇసు ఢీ సిల్టింగ్ చేసేందుకు గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఇరిగేషన్, మైనింగ్ అధికారులు పాల్గోన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వంత జీవోనెంబర్ 117 రద్దు చేయాలి

చేజర్ల జులై 24 ప్రభాతవార్త యుటిఎఫ్ రాష్ట్ర జిల్లా సంఘాల పిలుపు మేరకు విద్యారంగంలో నెలకొన్న జివో నెంబర్ 117ను రద్దు చేయాలని చేజర్ల మండల యుటిఎఫ్ శాఖ ఆద్వర్యంలో బుధవారం ఎంఇఒకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా వినతి పత్రంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకే సిలబస్సు, ఒకే పరీక్ష విధానం అమలు చేయాలని కోరారు. ఉన్నత పాఠశాలలో తెలుగు, ఆంగ్ల మాద్యమాలను కొనసాగించాలని తెలిపారు. ఉపాధ్యాయులకు సంబందించి 20 ప్రదాన సమస్యలను సత్వరమే పరిష్కారం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ చేజర్ల మండల అధ్యక్షలు ఆర్ వెంకటకృష్ణారెడ్డి, నాగినేని రమణయ్య, ఉపాధ్యాయులు సుబ్రమణ్యం వెంకటేశ్వర్లు, బుజ్జయ్య, సునీల్‌కుమార్, శ్రీరాములు, పోలయ్య, వెంకట్రావ్ షరీఫ్, తదితర ఉపాద్యాయులు పాల్గోన్నారు.

# అన్నా క్యాంటీన్ల పునరుద్దరణ పనులు వేగవంతం చేయండి

## కమిషనర్ సూర్య తేజ



**నెల్లూరు కార్పొరేషన్, జులై 24, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్నా క్యాంటీన్ల పునరుద్దరణ పనులను వేగవంతం చేసి రానున్న ఆగస్టు నెల 15వ తేదీ నాటికి అందుబాటులోకి తేవాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను కమిషనర్ సూర్య తేజ ఆదేశించారు. ఈ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్బంగా కమిషనర్ మాట్లాడుతూ గతంలో ఎంపికచేసిన అన్నా క్యాంటీన్ల ప్రాంగణాలను పరిశుభ్రం చేసి క్యాంటీన్ నిర్వహణకు అవసరమైన విద్యుత్, వెలుగు లు, ఫర్నిచర్ తదితర అన్ని మౌలిక వసతులను కల్పించాలని సూచించారు. అదే విధంగా నగర వ్యాప్తంగా మంచినీటి పఅపరాను అనునిత్యం పర్యవేక్షిస్తూ అంతరాయం లేని పరిశుభ్రమైన త్రాగు నీటి అందించేందుకు కృషి చేయాలని కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ ఎస్.ఈ సంపత్ కుమార్, ఈ.ఈలు సంజయ్, చంద్రయ్య, డి.ఈ లు, ఏ.ఈ లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా తొలిసారి అసెంబ్లీలో ప్రశాంతిరెడ్డి ప్రసంగం



**కోవూరు జూలై 24 ప్రభాతవార్త :** గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ భూ యాజమానులకు ఉరితాడు లాంటిదని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి బుధవారం తొలిసారిగా అసెంబ్లీలో కోవూరు ప్రజల తరపున తన గళాన్ని వినిపించారు. కోవూరు నియోజకవర్గం నుంచి తొలిసారిగా మహిళా ఎమ్మెల్యేగా గెలిచిన ఆమె అధ్యక్షా అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. గత పాలకులు అన్నా క్యాంటీన్‌లో భోజనం తినేవారిని భిక్షగాళ్లతో పోల్చారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం అన్నదాతను భిక్షగాళ్లగా మార్చేలా ల్యాండ్ టైటింలింగ్ యాక్ట్ తెచ్చారని, దానిని ప్రస్తుత తెలుగుదేశ ప్రభుత్వం రద్దు చేయడం శుభపరిణామమని, ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్తశుద్ధికి నిదర్శనమని, ఇందుకు ఆయనకు కోవూరు ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. బుధవారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేస్తూ రాష్ట్ర రెవెన్యూ , స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రతిపాదించిన బిల్లుపై జరిగిన చర్చలో ఆమె మాట్లాడారు. ఎమ్మెల్యేగా తొలిసారిగా అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిన కోవూరు ప్రజలకు ఈ సందర్బంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామ న్నారు. మొట్టమొదటి సారిగా అసెంబ్లీలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై మాట్లాడే అవకాశం రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ చట్టం భూ యాజమానుల మెడకు ఉరితాడు లాంటిదని దుయ్యబట్టారు. ఇటువంటి భయంకరమైన చట్టం తీసుకువచ్చి ప్రజల భూములపై పెత్తనం చేసే అవకాశం గత ప్రభుత్వం కల్పించిందన్నారు. గత దశాబ్దాలుగా ప్రజలకు జీవనాధారమైన భూమి హక్కు భద్రతకు గత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పెనుముప్పు తేవడంతో రైతులు ఆందోళనకు గురయ్యారన్నారు. రైతులకు ఇచ్చే పాసుపుస్తకాలపై జగన్‌మోహన్‌రెడ్డి బొమ్మ ఎందుకు అని ఆమె ప్రశ్నించారు. భూ యాజమానులకు ఒరిజినల్ పట్టా ఇవ్వకుండా కేవలం జెరాక్స్ డాక్యుమెంట్లు ఇవ్వడం విడ్డూరం అన్నారు. బాధితులు డివిజనల్, జిల్లా స్థాయి సివిల్ కోర్టులకు వెళ్లే అవకాశం లేకుండా గత ప్రభుత్వం ప్రయత్నించిందన్నారు. భూమి ఉన్న వ్యక్తి రెండేళ్ల పాటు తన భూమిని నిరూపించుకోకుంటే అది కబ్జా చేసిన వారి పేరు మీద బదిలీ కావడం ప్రమాదకరమన్నారు. ఇటువంటి చట్టం వలన భూములపై రైతులు హక్కులు కోల్పోడం జరిగిందన్నారు. పేదల కడుపు నింపేలా ముఖ్యమంత్రి అన్నా క్యాంటీన్‌లు తీసుకువచ్చారని, ఇటువంటి పథకాన్ని పునరుద్దరించిన ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అందుకే ప్రజలు వైసీపీని తరిమికొట్టి కేవలం ఆ పార్టీకి 11 సీట్లే ఇచ్చారని పేర్కొన్నారు. ఇటువంటి ప్రమాదకరమైన చట్టాన్ని తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రద్దు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం, ప్రభుత్వంలోకి రాగానే దీనిని రద్దు చేస్తూ బిల్లు పెట్టడం శుభపరిణామం అన్నారు. ఇందుకు కోవూరు నియోజకవర్గ ప్రజల తరపున ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

## సంగం తహసిల్దారు రమాదేవి దంపతులకు ఘన సన్మానం



**సంగం జులై 24 ప్రభాతవార్త :** సంగం తహసిల్దారు కార్యాలయం నుండి బదలీపై వెళుతున్న సంగం తహసిల్దారు రమాదేవి దంపతులను రెవిన్యూ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఎన్నికల సమయంలో బదలీపైన సంగం తహసిల్దారుగా వచ్చిన ఆమె ఎంతో సమర్ధవంతగా ప్రజల సమస్యలు పరిష్కరించారని,సిబ్బందికి విధి నిర్వహణలో మంచి సూచనలు ఇచ్చారని అధికారులు ప్రశంసించారు. ఈ సందర్భంగా అధికారులు తహసిల్దారు రమాదేవి దంపతులను శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు .ఈకార్యక్రమంలో ఎంఇఒ బి .మల్లయ్య, రెవిన్యూ సిబ్బంది పాల్గోన్నారు.

## తెదేపా కార్యాలయంలో గుర్రం జాషువా వర్ధంతి



**కందుకూరు/వలేటివారిపాలెం జూలై 24, ప్రభాతవార్త :** కందుకూరు పట్టణంలోని తెదేపా కార్యాలయంలో బుధవారం కవికోకిల గుర్రం జాషువా 53వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగ నిర్వహించారు. నియోజకవర్గ ఎస్సీ సెల్ ఆధ్వర్యలో జరిగిన ఈ కార్యక్రమానికి పట్టణ తెదేపా అధ్యక్షుడు దామా మాల్లేశ్వరరావు ముఖ్యఅతిదిగా పాల్గోన్నారు.జాషువా చిత్రపటానికి పూలమాలవేసినివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజాన్ని మేల్కొలిపే జాషువా గారి రచనలు బడుగు బలహీన వర్గాలను చైతన్యపరుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ సెల్ నాయకులు ముచ్చు శ్రీను, ముచ్చు వేణు, చిలకపాటి మధు, కరేటి ప్రభాకరరావు, పల్లె రఘబాబు, కందుల వెంకటరావు, బద్దిపూడి శిఖామణి, చదలవాడ కొండయ్య, రెబ్బవరపు మాల్యాద్రితదితరులు పాల్గోన్నారు.

## పోస్టల్‌శాఖ పధకాలను ప్రజలవద్దకు చేర్చాలి



**కందుకూరు/వలేటివారిపాలెం జూలై 24, ప్రభాతవార్త :** పోస్టల్ శాఖ అమలు చేస్తున్న పధకాలను సద్వినియోగం చేసుకోవాలని కందుకూరు పోస్టల్ ఏఎస్పీ మాధురిమధువాణి ప్రజలకు సూచించారు.బుధవారం స్దానిక జిల్లా పరిషత్ హైస్కూలులో స్దానిక హెడ్‌పోస్టాఫీస్ పోస్టుమాష్టర్ గురవయ్య అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ శాఖ అమలు చేస్తున్న డాక్ చాపల్ అనే కార్యక్రమాన్ని పరిచయం చేశారు. ఈకార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని పోస్టల్ శాఖ ఇన్సూరెన్స్, డిపాజిట్‌స్కీం, బాంకింగ్ తదితర సేవాకార్యక్రమాలు ఇతర ప్రభుత్వ సంస్దల కంటె ఎక్కువలాభదాయకంగా అందిస్తున్నట్లు తెలిపారు.వీటిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆమె ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలుతోపాటు పోస్టల్ సిబ్బంది వీరబ్రహయ్య,వెంకటేశ్వర్లు, ద్వారకామణి

## పంచాయతీ స్థలంపై కూటమి నేతల గేమ్

**జలదంకి,జులై24,ప్రభాతవార్త :** పంచాయతీ స్థలం విషయమై కూటమి నేతలు గేమ్‌ప్లాన్ ఇరువురు ఆశావహుల మద్య వివాదం జలదంకిలో చర్చనియాంశమైంది.ఇద్దరికి చెందిన వ్యక్తులు మొహరించి స్థలం మాకంటే మకని గొడవ పడడంతో కద పోలీష్ స్టేషన్‌కు చేరింది.కూటమి నేతలు ఎవరకి వారుగ తమ వర్గానికి చెందిన వారికి అభయం ఇవ్వడం సమస్యను జఠిలం చేసిందని గ్రామంలో చర్చనడుస్తుంది.స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలో కెయిరోడ్ ప్రక్కన కొద్దిపాటి జాగ వుంది.ఆప్లేసుకై ఇద్దరి మద్య పోటీనెలకొంది.ఒకరేమో బార్బర్‌షాపు పెట్టేందుకు మరోకరు టిఫిన్ స్టాల్ నిర్వహణకై పోటీ పడ్డట్టు చెప్పుకుంటున్నారు.ఇంకేముంది టిడిపి,బిజెపి నేతలను వారు ఆశ్రయించి సాయం చేయమని వేడుకున్నారట. ఈక్రమంలో నేతలు వారికి ఏఅభయమిచ్చారో ఏమోకాని మంగళవారం రాత్రి ఆశపడ్డ మహేష్,శీతమ్మలు తమ తమ సపోర్టర్స్ ను వెంటపెట్టుకొని స్థలం వద్ద తిష్టవేసి పనులకై ఉపక్రమించారని చెప్పుకొంటున్నారు.ఆసందర్భంలో ఇరువర్గాల మద్య పెద్ద గొడవ జరిగిందని చెబుతున్నారు.దీనిపై సీతమ్మ తమను జుట్టుపట్టుకొని దాడి చేశారని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.పోలీసులు బుధవారం గ్రామంలో విచారించారు.ఎవ్వరకి ఎటువంటి అనుమతులు పంచాయతి నుంచి లేవని కావున వివాదాల జోలికి వెళితే చర్యలు తప్పవని హెచ్చరించారని సమాచారం.సున్నితమైన ఈవ్యవహారం కొందరు కలుగజేసుకొని సర్దిచెప్పకపోయి వుంటే పరిణామాలు వేరుగ వుండేవని ఆక్కడివారు ఆందోళన వ్యక్తంచేశారు.కావున నాయకులు దీనికి ఇంతటితో పులుస్టాప్ పెట్టి పంచాయతి అభివృద్ది,సమస్యలపై దృష్టి మరల్చి హూందాగ వ్యవహరించాలని గ్రామ ప్రజలు సూచిస్తుండడం గమనార్హం.

## గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా తయారు కావాలి



**కోవూరు జూలై 24 ప్రభాతవార్త :** జిల్లాలోని అన్ని గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా తయారయ్యేందుకు గ్రామ పంచాయతీ పాలకవర్గం , సచివాలయ ఉద్యోగులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా పంచాయతీ అధికారి సుస్మితారెడ్డి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు కూడా పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలన్నారు. అదేవిధంగా ఇంకా ఎవరైనా వ్యక్తిగత మరుగుదొడ్లు కట్టించుకోకపోతే ప్రస్తుతం ఈ పథకం ద్వారా దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా పంచాయతీకి చెల్లించాల్సిన ఇంటి పన్ను, కుళాయి పన్నులను సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధికి పాటు పడాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు , గ్రామ సచివాలయ ఉద్యోగులు కూడా ఈ సీజన్‌లో వచ్చే వ్యాధులపై ఆరోగ్య సిబ్బంది ద్వారా ప్రజలకు అవగాహన కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా మంచినీటి పైప్‌లైన్‌లకు లీకేజీలు ఉంటే వెంటనే వాటికి వరమ్మతులు చేయించేలా దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీరామాంజనేయులు, ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు , సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## డాక్యుమెంట్స్ లేని ఎస్టి విద్యార్ధులకు ఆధార్ కార్డును జారీ చేయండి

**నెల్లూరు అర్బన్, జులై 24, ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆధార్ స్పెషల్ డ్రైవ్ సెంటర్లలో ఎటువంటి డాక్యుమెంట్స్ లేని ఎస్సి, ఎస్టి విద్యార్ధులకు ఆధార్ నమోదును చేపట్టాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మాస ప్రసాద్ కోరారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా కలెక్టర్‌ని కలిసి వినతిపత్రం సమర్పించారు. సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ఎస్టి సామాజిక వర్గానికి చెందిన విద్యార్ధులు ఆధార్ కార్డు లేక ఎదుర్కొంటున్న సమస్యలను వారు కలెక్టర్‌కి వివరించగా కలెక్టర్ సావధానంగా విని జిల్లాలో పదివేల మంది ఆధార్‌లేని వారిని గుర్తించామని వారికి లేట్ రిజిస్ట్రేషన్ ఆఫ్ బర్త్ సర్టిఫికేట్‌ను మండల తహశీల్దారుల ద్వారా జారీ చేసి వారికి ఆధార్ జారీ చేసే డ్రైవ్ చేపట్టామని వారు తెలిపారు. జిల్లాలోని తహశీల్దారులందరూ ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఆధార్ కార్డు లేని వారందరికీ ఆధార్ కార్డు వచ్చే విధంగా కృషి చేసేటట్లుగా చర్యలు గైకొంటామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిటీఏ రాష్ట్ర కోశాధికారి ఆదినారాయణ, నగర అధ్యక్షులు ఖాజా రంతుల్లా, నగర కోశాధికారి పెంచల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయండి

**నెల్లూరు అర్బన్, జులై 24, ప్రభాతవార్త :** ఇళ్ల స్థలాల కొరకు నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్‌కు బుధవారం వినతి పత్రం అందజేసిన సీనియర్ జర్నలిస్టులు ఐ. మల్లికార్జున్ ఆధ్వర్యంలో అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, జర్నలిస్ట్ పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో కళాశాలలో 50 శాతం ఫీజు రాయితీ, జర్నలిస్టులకు శాశ్వత భవనంను ఏర్పాటు చేయాలని కోరారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని కనుపర్తిపాడు, ఆమంచర్లలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు గుర్తించడం జరిగిందన్నారు. అయినప్పటికీ ఆలస్యం జరగుతూనే ఉంది. అందువల్ల అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, నెల్లూరు జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రైవేట్ పాఠశాలల్లో కళాశాలలో చెల్లించు ఫీజులో 50 శాతం రాయితీ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, అదే విధంగా జర్నలిస్టులకు శాశ్వత భవనం జిల్లాలోని వివిధ ప్రాంతాల నఉండి సమస్యలపై వచ్చే బాధ్యతలకు తమ సమస్యలను జర్నలిస్టు ద్వారా ప్రభుత్వానికి విన్నవించుకునేందుకు అవకాశం కల్పించి జర్నలిస్టు భవనాన్ని నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్ ని కోరారు. జర్నలిస్టు సమస్యలపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భరత్, హుస్సేన్, సురేంద్ర, శ్రావణ్, ఇలియాస్, పోలయ్య, నాయబ్, అభిషేక్ పాల్గొన్నారు.



## సంపన్నులకు వరాలు సామాన్యులకు శూన్యహస్తాలు అందించిన బడ్జెట్

ఐఎఫ్‌టీయు జిల్లా కార్యదర్శి ఆర్.మోహన్

**ఉలవపాడు, జులై 24, ప్రభాతవార్త :** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 48,20512 కోట్ల బడ్జెట్‌లో అధిక భాగం కార్పొరేట్ వైపు పరుగులు తీస్తుందని దేశంలో 62శాతం ప్రజలకు పని కల్పిస్తున్న వ్యవసాయ రంగం, ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో పాటు అన్ని కీలక రంగాల్లో బడ్జెట్ కోత విధించి సామాన్యులకు శూన్యహస్తాలు అందించిన బడ్జెట్ వ్యతిరేకంగా పోరాడాలని ఐఎఫ్‌టీయు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఆర్.మోహన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కామ్రేడ్ ఆర్.మోహన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విభజన గుర్తై 10 సంవత్సరాలు దాటిన ఇంత వరకు విభజన హామీలు అమలు చేయలేదు. ప్రత్యేక హోదా ప్రస్తావనే లేదు. రాజధాని అమరావతి గ్రాంట్‌గా ఇవ్వవలసిన 15 వేల కోట్ల రూపాయలు నిధుల్ని ప్రపంచ బ్యాంకు ఇతర ఆర్ధిక ఏజన్సీల ద్వారా అప్పులు ఇప్పించడం వలన ఆంధ్రప్రదేశ్ అప్పుల ఊబిలో కూరుకుపోతుంది తప్ప ప్రయోజనమేమి లేదని విమర్శించారు. అంతే కాకుండా వ్యవసాయ రంగానికి నిధుల కోత విధించారు. ఎరువుల సబ్సిడీ 24,894 కోట్ల రూపాయలు మేర కోత విధించారు. గ్యాస్ సబ్సిడీ 2023-24 సంవత్సరంలో 1,2,260 కోట్ల రూపాయలు కేటాయించగా, ఈ బడ్జెట్‌లో రూ.100 కోట్ల రూపాయలు కోత విధించి 11,925 రూపాయలకు కోత విదించారని, యూరియా సబ్సిడీ 2022-23 బడ్జెట్‌లో 1,65,217 కోట్ల రూపాయలు కేటాయించగా ప్రస్తుత 2024-25 బడ్జెట్‌లో 1,00,346 కోట్ల రూపాయలు కేటాయించి 65 వేల కోట్ల రూపాయలు కోత విధించాలని, రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ప్రస్తావన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ సమస్య పరిష్కారం పేరుతో ఎంప్లాయిమెంట్ లింక్డ్ ఇన్సెంటు పథకం నిరుద్యోగులకు ఉపాధి కల్పించకపోగా పెట్టుబడి దారులకు రాయితీలు కల్పిస్తుందని అలాగే ఉపాధి హామీ పథకానికి గత సంవత్సరం కేటాయించిన 86 వేల కోట్ల రూపాయల నిధులను ఈ బడ్జెట్లో కొనసాగించారని, 2023-24 సంవత్సరానికిపెట్టిన ఖర్చు కన్నా తక్కువ కేటాయింపులు కేటాయించాలని ఇప్పటికే ఈ ఆర్ధిక సంవత్సరం మొదట నాలుగు మాసాలలో 41,500 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. ఇక్కడ మిగిలిన ఎనిమిది మాసాలకు 44,500 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టడానికి ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాలలో తీవ్రంగా నెలకొన్న నిరుద్యోగ సమస్యను ఎదుర్కోవడానికి ఉపాధి హామీ పథకానికి నిధులు రెండు లక్షల కోట్ల రూపాయలకు పెంచాలని



డిమాండ్ చేశారు.

## అరాచకాలపై వెల్లువెత్తిన వినతులు

**నెల్లూరు, జులై 24, ప్రభాతవార్త - వైద్యం :** గత వైసిపి ప్రభుత్వంలో భూ కబ్జాలు, అరాచకాలు, దోపిడిలు దండాలు మితిమీరిపోయాయని అందుకు నిదర్శనం ఈ వినతులేనని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రలు తెలిపారు. బుధవారం రెవెన్యూ శాఖ మంత్రి రవిచంద్రలు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యాలయం, మంగళగిరిలో ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ అరాచకాలపై, వైసిపి నేతల భూ ఆక్రమణల పై ప్రజల నుండి వినతి పత్రాలు పెద్ద ఎత్తున వచ్చాయి. వైసిపి ప్రభుత్వ సాయంతో భూములను 22ఎ లో పెట్టి, భూ యజమానులను బెదిరించి వారి నుండి భూములను వైసిపి నేతలు అక్రమంగా లాక్కున్నారు. భూ సర్వేల పేరిట రైతలపై ఒత్తిడి తెచ్చి వారి భూములను దోచుకున్న పాపం వైసిపి నాయకులదే. భూ ఆక్రమణలపై వచ్చిన వినతి పత్రాలలో అధికం వైజాగ్ ప్రాంతానివే. గత టిడిపి ప్రభుత్వ హయాంలో వీఆర్‌ఓలకు జీతాలు, టిఏలు, డిఏలు అందాయి. కానీ వాటిని రద్దు చేసి ఉద్యోగులను మోసగించిన ఘనత మాత్రం వైసిపి ప్రభుత్వానిదే. ఉద్యోగులకు టీఏలు, డీఏలు కూడా ఇవ్వని అసమర్ధ ప్రభుత్వంగా వైసిపి ప్రభుత్వం నిలిచింది. జీతాలు దొరికితే చాలనే దుర్భర స్థితికి ఉద్యోగులను చేర్చింది. మీటర్ రీడల్స్‌కు టిడిపి ప్రభుత్వ రూ. 3.60పై.లు ఇస్తే వైసిపి ప్రభుత్వం కేవలం రూ. 3లకే పరిమితం అయింది. ఆ 60 పైసలు ఎవరి జుబుల్లోకి వెళ్లాయో వైసిపి నేతలు చెప్పాలన్నారు. భూ సమస్యలతో పాటు ఎలక్ట్రిక్ సిటీ, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టర్ ఉద్యోగులకు సంబంధించిన అనేక సమస్యలను ప్రజలు మా దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు ఇస్తున్న వినతి పత్రాలను చూస్తుంటే గత ఐదేళ్ల



పాలనలో ప్రజలు, మహిళలు, వృద్ధులు పడిన ఇబ్బందులు కళ్ళకు కట్టినట్లు కనిపిస్తున్నాయి. ప్రజలు ఇచ్చే ప్రతి వినతి పత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖలకు పంపి ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## ఆడపిల్లలను చదివించాలి : భేటీ బచావో.. భేటీ పడావో

**కోవూరు జూలై 24 ప్రభాతవార్త :** భేటీ బచావో.. భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా ఆడశిశు హత్యలను అరికట్టడమే కాకుండా ప్రతి ఆడబిడ్డకు భద్రత, రక్షణ ఉండేలా ప్రభుత్వం చేస్తున్న పథకాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేలా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని చైల్డ్ జిల్లా ప్రొటెక్షన్ ఆఫీసర్ సురేష్ తెలిపారు. కోవూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం భేటీ బచావో.. భేటీ పడావో పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా బాల్య వివాహాలు జరగడం వలన అనేక అనర్థాలు ఉన్నాయని, దీనిపై తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించేలా అంగన్‌వాడీ కార్యకర్తలు దృష్టి పెట్టాలన్నారు. సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే చదువే కీలకమని, ఆడపిల్లను చదివించేలా తల్లిదండ్రులు దృష్టి పెట్టాలన్నారు. ప్రతి ఆడబిడ్డ విలువైందని, ఆ బిడ్డను చదివిస్తే దేశానికి ఎంతో ప్రయోజనకరమన్నారు. ఎస్సై రంగనాథ్ గౌడ్ మాట్లాడు తూ బాల్య వివాహాలపై గ్రామాల్లో అవగాహన కల్పించేలా చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బాల్య వివాహాలు జరిగితే ఏ విధమైన నష్టాలు ఉంటాయో తల్లిదండ్రులకు వివరించాలన్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించేలా చూడాలన్నారు. ప్రధానంగా ఆడపిల్లల లింగ నిష్పత్తి తగ్గడం వలన దేశంలో




మహిళా శక్తి తగ్గింపోతుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సీడీపీవో జ్యోతి, తహసీల్దార్ విజయశ్రీ ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నిరంజన్ పలు సూచనలు చేశారు. అనంతరం భేటీ బచావో.. భేటీ పడావో సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన సూపర్‌వైజర్లు రాధిక, ఉమా, ప్రసన్నలక్ష్మి, శకుంతల, ప్రమీలా, పద్మావతి, సుమిత్ర, రమణి, నాగభూషణమ్మ , నిర్మల, సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారు.

## బోగోలు-కొండబిట్రగుంట రోడ్డుకు ఇరువైపుల కంప కర్ర చెట్లను తొలగించండి

**బిట్రగుంట, జులై 24 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన బోగోలు నుండి కొండబిట్రగుంటలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానానికి వెళ్లే మార్గంలో రోడ్డుకు ఇరువైపుల దట్టంగా పెరిగిన ముళ్లపొదలను తొలగించాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. ముళ్ల పొదలు ఏపుగా పెరగడంతో ఎదురుగా, మలుపుల వద్ద వాహనాలపై వెళ్లటప్పుడు ఎదురు వాహనాలు కనపడక ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ముళ్ల పొదలు దట్టంగా పెరగడం వల్ల రాత్రి సమయాలలో ద్విచక్రవాహనాలపై వెళ్లే వారికి దొంగల బెడద, విషసర్పాల బెడద ఎక్కువుగా వుందని ఆవేదన చెందుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి పుణ్యక్షేత్రానికి వెళ్లే ఈ మార్గంలో రోడ్డుకు ఇరువైపుల ముళ్ల పొదలు తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



## ఉలవపాడులో వెంకటరమణయ్య జయంతి వేడుకలు



**ఉలవపాడు, జులై 24, ప్రభాతవార్త :** ఉలవపాడు శాఖా గ్రంధాలయంలో గ్రంధాలయ ఉద్యమ నేత, గ్రంధాలయ పితామహుడు కీర్తి ప్రతిష్టలు అందుకున్న అయ్యంకి వెంకటరమణయ్య 134వ జయంతి వేడుకలను బుధవారం ఉలవపాడు శాఖా గ్రంధాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి గ్రంధపాలకుడు దాసరి కోటేశ్వరరావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో రాష్ట్రస్థాయి గ్రంధాలయ సంఘం 1914 ఏప్రిల్ 10న విజయవాడలో స్థాపించడం జరిగిందని ప్రజలలో అక్షరాస్యత, జ్ఞానం, అంగాహనాలను వ్యాప్తి చేయాలనే లక్ష్యంతో ఈ సంఘం స్థాపించడం జరిగిందని ఆయుర్వేదం, ప్రకృతి వైద్యంతో సిద్ధ హస్తులు పత్రిక సంపాదకుడు గ్రంధాలయ సర్వస్వము అనే పత్రికను స్థాపించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సెయింట్ పీటర్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ అభివృద్ధికి ప్రజలు సహకరించాలి



**ఉలవపాడు, జులై 24, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీకి చెల్లించాల్సిన ఇంటి పన్ను, కుళాయి పన్నులు సకాలంలో ప్రజలు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి తోడ్పడాలని పంచాయతీ కార్యదర్శి విజయమ్మ తెలిపారు. మండల కేంద్రమైన ఉలవపాడు గ్రామ పంచాయతీకి సంబంధించి బుధవారం ప్రత్యేక గ్రామ సభను సర్పంచ్ మానికల నాగలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పరిసరాలు పరిశుభ్రతకు ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలన్నారు. అలాగే మండలంలోని వీరేపల్లి, చాగల్లు గ్రామ పంచాయతీ పరిధిలో ఓడీఎఫ్‌పై ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించారు. ఈ గ్రామ సభలో చాగొల్లు సర్పంచ్ లీలపల్లి లత చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామంలో శానిటేషన్ పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఓడీఎఫ్ జల జీవన మిషన్ అంశాలపై వివరించారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్ల వాడకాన్ని అలవర్చుకోవాలని తడి పొడి చెత్తలను వేర్వేరు డస్ట్ బిన్‌లో వేయాలని సూచించారు. జల జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి మంచినీటి కుళాయిని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లు లేని వారిని రెండు రోజుల్లో గుర్తించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాస్కర్, సచివాలయ సెక్రటరీ కోటి, సచివాలయ సిబ్బంది, ఉలవపాడు ఎంపీటీసీ యలమందమ్మ, సన్నిబోయిన ప్రభావతి, రాసగల్లు శివ, బొడ్డు ప్రసాద్, ఆటో కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణారెడ్డిని పరామర్శించిన చేజర్ల



**కోవూరు జూలై 24 ప్రభాతవార్త :** కోవూరు టీడీపీ నాయకులు కాటంరెడ్డి కృష్ణారెడ్డి మాతృమూర్తి అనసూయమ్మ ఇటీవల మృతిచెందారు. ఈ మేరకు నెల్లూరు మాగుంట లేఅవుట్‌లోని వారి నివాసంలో కృష్ణారెడ్డిని బుధవారం జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా పలు విషయాలపై చర్చించారు. టీడీపీ నాయకులు రామారావు, విజయ్, మురళీకృష్ణారెడ్డిలు ఉన్నారు.

## కేంద్రబడ్జెట్‌లో ఎపికి ఎక్కువ నిధులు ఇవ్వడం హర్షదాయకం - గొంగటి



**వింజమూరు, జులై24, ప్రభాతవార్త :** దేశంలోనే అంధ్రప్రదేశ్ ప్రనథమస్థానంలో నిలుస్తుందని చెప్పడానికి తాజాగా కేంద్ర ప్రభుత్వం ఆంధ్రరాష్ట్రానికి కేటాయించిన నిధుల కేటాయింపు ప్రత్యక్ష సాక్ష్యమని టిడిపి మండల కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు భారీగా నిధులు కేటాయించడం ఆంధ్రరాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందని ఎన్‌డిఎ కూటమిలో ప్రధాన భాగస్వామి గా ఉన్న టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంలో తనకున్న ప్రాధాన్యత ఈనిధుల కేటాయింపు నిదర్శనమన్నారు. అమరావతి అభివృద్ధికి 15000కోట్ల రూపాయలు కేటాయించడం , పోలవరాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిర్మించేందుకు ఒప్పుకోవడం రైల్వే శాఖకు బడె ంజట్ కేటాయింపు రాష్ట్రంలోని వివిధ అభివృద్ధి పనులకు అత్యధిక బడ్జెట్ నిధులు కేటాయించడం ఆంధ్రరాష్ట్ర అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఈసందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఎన్‌డిఎ ప్రభుత్వానికి వింజమూరు పట్టణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, ముస్లిం మైనార్టీ న ఆయకులు షేక్ మహబూబ్‌బాషా, పి.మాల్యాద్రి, ఎం.వెంకటేశ్వర్లు, అంకయ్య, వై.శ్రీనివాసులు, జి.రామ్మోహన్‌రావ్, రమణయ్య, వెంకటేశ్వర్లు, గూడూరు రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి సర్వే పారదర్శకంగా నిర్వహించాలి



**కోవూరు జూలై 24 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఆగస్టు 2వ తేది వరకు నిర్వహిస్తున్న కుష్టు వ్యాధి సర్వేను ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పారదర్శకంగా నిర్వహించాలని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యు లు డాక్టర్ ఇర్ఫాన్ తెలిపారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలో జరుగుతున్న ఈ సర్వే కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సర్వేను డోర్‌టుడోర్ వెళ్లి చేపట్టాల్సి ఉంటుందన్నారు. వీటికి సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రజలు కూడా ఈ సర్వేకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఇలియాజ్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంఇవో గోవిందయ్య




**కావలి రూరల్, జులై 24 ప్రభాతవార్త :** కావలి పట్టణం గుర్రం వారి వీధిలోని ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలను కావలి మండల ఒకటవ విద్యాశాఖాధికారి బండి గోవిందయ్య పరిశీలించారు. ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు. అనంతరం విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి రుచికరమైన భోజనం అందే విధంగా చూడాలని పాఠశాల ఉపాధ్యాయులను కోరారు. విద్యార్థులు పాఠశాలలో భోజనం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల హాజరు శాతం నూరు శాతం విధంగా చూడాలని చెప్పారు. ప్రభుత్వం సరఫరా చేసిన స్కూలు బ్యాగులను విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఉపాధ్యాయులకు తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు.

## పేదలకు చీరలు వితరణ



**కావలి రూరల్, జులై 24 ప్రభాతవార్త :** కావలి పట్టణానికి చెందిన స్వర్గీయ నాగలక్ష్మమ్మ జ్ఞాపకార్ధం వారి మేనల్లుడు, సంయుక్త సేవా సంస్థ సభ్యులు డాక్టర్ కె.సుబ్బారెడ్డి, డాక్టర్ పి.పద్మజ దంపతులు సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో బుధవారం ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గంగపట్నం సురేంద్ర ద్వారా పేదలకు చీరలు వితరణ చేశారు. ఈ సందర్భంగా గంగపట్నం సురేంద్ర మాట్లాడుతూ డాక్టర్ సుబ్బారెడ్డి వారి మేనత్త నాగలక్ష్మమ్మ జాపకార్ధం పేదలకు చీరలు వితరణ చేయడం సంతోషంగా వుందని తెలిపారు. డాక్టర్లు కె.సుబ్బారెడ్డి, పి.పద్మజలు తల్లిదండ్రులు లేని అనాధ బిడ్డ మహిమను సంయుక్త సేవా సంస్థ ద్వారా దత్తత తీసుకొని చదివిస్తూ పాపకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చూస్తూ మానవత్వాన్ని చాటుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా వారికి తమ సంస్థ ద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని చెప్పారు. నాగలక్ష్మమ్మ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని ప్రార్దిస్తున్నామని తెలిపారు.

## వ్యవసాయ సహాయకులకు శిక్షణా తరగతులు



**అనంతసాగరం, జులై24, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన అనంతసాగరంలోని రైతు సేవా కేంద్రంలో బుధవారం మండల వ్యవసాయాధికారి బి.శ్రీనివాసచక్రవర్తి ఆధ్వర్యంలో మండల ఉద్యానవన అధికారి రాజశేఖర్, మండల గణాంకాధికారి మోహన్ లు గ్రామ వ్యవసాయ సహాయకులకు, ఉద్యానవన సహాయకులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో వచ్చే పంట కోత ప్రయోగాల గురించి , వచ్చే పంట కోత దిగుబడల గురించి వివరించారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ సహాయకులు, ఉద్యానవన సహాయకులు పాల్గొన్నారు.

## గ్రమాభివృద్దే లక్ష్యం




**వరికుంటపాడు, జులై24, ప్రభాతవార్త :** గ్రామంలో నెలకొనివున్న సమస్యలను వెంటనే పరిష్కరించి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని పామూరుపల్లి సర్పంచ్ తెల్లగొర్ల సుశీల అన్నారు. బుధవారం స్కానిక పంచాయతి కార్యాలయంలో ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు. ఈసందర్భంగ ఆమె మాట్లాడుతు ప్రభుత్వం నిర్దేశించిన మేరకు స్వశ్చభారత్ మిషన్ 2.0, జలజీవన్ మిషన్, స్టాప్ డయోరియా కార్యక్రమాలను గ్రమంలో పక్కాగ అమలుచేయాలని అదికారులకు సూసించారు. వర్షాకాలం ప్రారంభమైనందున ఎక్కడ నీళ్ళు నిలువ వుంచకుండ పారిశుద్య పనులు చేపట్టాలని చెట్లను తొలగించాలని చెప్పారు. పంచాయతి కార్యదర్శి పావులూరి సురేష్, గ్రమ పెద్ద తెల్లగొర్ల వెంకటయ్య వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సంకటహార చతుర్థి పూజలు



**కోవూరు జూలై 24 ప్రభాతవార్త :** కోవూరులోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో వెలసి ఉన్న శ్రీ వినాయకునికి బుధవారం సంకటహార చతుర్థీ పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారికి అభిషేక పూజలను ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించరు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించండి



**వరికుంటపాడు, జులై24, ప్రభాతవార్త :** పాఠశాల విద్యారంగంలో నెలకొనివున్న అనేక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలంటు యుటిఎఫ్ వరికుంటపాడు మండలశాఖ బుధవారం మండల విద్యాశాఖాదికారి2 రమణయ్య డిప్యూటితహసిల్దార్ నరసారెడ్డిలకువినతిపత్రాలను అంద జేశారు. ఈసందర్బంగ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి వి సుబ్రహ్మన్యం మాట్లాడుతు రాష్ట్రంలో విద్యారంగ సంస్కరణల ఫలితంగ రాష్ట్ర విద్యావ్యవస్థ అస్థవ్యస్తగ మారిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యమైపోతున్నాయని కాబట్టి ప్రభుత్వం పరిస్థితులను చక్కదిద్దాలని కోరారు. జిఒనంబర్ 117ను వెంటనే రద్దుచేసి టీచర్లను కేటాయించాలని ఒకటి నుండి 5వతరగతి వరకు ఒకే పాఠశాలలో నడిచేల రాష్ట్ర వ్యాప్తం గ ఒకే సిలబస్ ఒకే పరీక్షావిధానాన్ని అమలు పరచేల చూడాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కె చంద్రశేఖర్ రెడ్డి, ఎఫ్‌డబ్లుఎఫ్ జిల్లా డైరెక్టర్ షేక్ కరిముల్ల, మండల నాయకులు మేడసాని సుబ్బారావు, హరిశ్చంద్రప్రసాద్, కాంతారావు, దామోదర్‌రావు, శోబన్‌బాబు, రవూఫ్, తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ నగేష్‌ను సత్కరించిన కూటమి నేతలు



**కావలి, జులై 24 ప్రభాతవార్త :** ఎన్నికల సమయంలో కావలి తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన నగేష్ తిరిగి ఆయన ప్రాంతానికి బదిలీ కావడంతో బుధవారం కావలి ఎన్డీఏ కూటమి నేతలు ఘనంగా సత్కరించారు. దుశ్శాలువతో సత్కరించి పూలబొకె అందజేశారు. ఆయన సేవల్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, కావలి ఏరియా వైద్యశాల డైరెక్టర్ చవల రామకృష్ణ, టిడిపి నేతలు గాదంశెట్టి వేణుగోపాల్, పల్లపు మోహన్, శివ, వేణు, జనసేన కావలి పట్టణ అధ్యక్షుడు పొబ్బా సాయివిఠల్, రామాంజనేయులు, వెంకటాద్రినాయుడు తదితర ఎన్డీఏ కూటమి నేతలు పాల్గొన్నారు.

## రాధాకృష్ణ ప్రభుత్వ ఉన్నతపాఠశాల చాకలికొండలో క్రీడాదినోత్సవ వేడుకలు



**వింజమూరు, జులై24, ప్రభాతవార్త :** రాధాకృష్ణ ప్రభుత్వ ఉన్నతపాఠశాల చాకలికొండలో శిక్ష సప్తాహాలో భాగంగా మూడవరోజు క్రీడా దినోత్సవాన్ని వ్యాయామ ఉపాధ్యాయుడు వెలుగోటి కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా స్వదేశీ ,సాంప్రదాయ క్రీడలైన యోగ , ధ్యానం, కుందుడుగుమ్మ్మ, బొంగరాలాట, చిల్లాకోడు, గోలీలాట, తొక్కుడుబిళ్ళ, తాడు లాగుట, స్కిప్పింగ్ తదితర ఆటలను నిర్వహించి వాటి ప్రాముఖ్యతను వివరించారు. చార్టుల రూపంలో వాటిని ప్రదర్శించారు. ప్రపంచదేశాలకు పై ఆటలను పరిచయం చేసింది మన భారతదేశమేనని సగర్వంగా చెప్పారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పి.విజయకుమారి, ఎ.సుభాషిణి, సురేష్, పి.సీతామహాలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ సూరా రామిరెడ్డి, గురుశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేనలో క్రియాశీలక సభ్యులుగా చేరిన సీనియర్ జర్నలిస్టు మాబ్ భాష



**గుడ్లూరు, జులై 24, ప్రభాతవార్త :** ఇటీవల జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నాల్గో విడత క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమం సందర్భంగా సీనియర్ జర్నలిస్టుమాబ్ భాష జనసేనలో క్రియాశీలక సభ్యు లుగా చేరారు. ఈసందర్భంగా జర్నలిస్టు భాషా మాట్లాడుతూ ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ అనుసరించిన వ్యూహాలు ఆయన ఆశయాలు జనసేన పార్టీ సిద్దాంతాలు నచ్చి క్రియాశీలక సభ్యుడుగా చేరాను. అలాగే కందుకూరు నియోజకవర్గ జనసేన నాయకులు దేవళ్ళ భాస్కరరావు సుహృద్భావం మా మండల జనసేన నాయకులు పలు ప్రజా సంబంధ సమస్యలు పట్ల చూపిస్తున్న చొరువ కూడా ప్రధాన కారణం, సభ్యత్వ నమోదులో పాల్గొన్న జనసేన నాయకులు మూలగిరి శ్రీనివాస్ అన్నంగి చలపతి అని మిశెట్టి మాధవరావు, బైరవరపు రాజశేఖర్, సన్నిశెట్టి గిరి, కుంచాల అంకమరావు, ఆలా శివ తదితరులు పాల్గొన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS | CLASSIFIEDS | వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ **I, NAGALAPATI RAM PRASAD REDDY** S/O RAMA MOHAN REDDY R/O Kalivelipalem Nellore Rural Brahmadevam Andhra Pradesh-524346 changed my minor Son's name from NAGALAPATI JAITHRA RAM alias NAGALAPATI JAITHRA RAM REDDY alias JAITHRA RAM REDDY NAGALAPATI to **N JAITHRA RAM REDDY** aged 15 Years.

**(Ro.No.16734)**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## జంప్ రోప్ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందనలు



**కావలి రూరల్, జులై 24 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం కొత్తసత్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కావలిలో జరిగిన సబ్ జూనియర్ జంప్ రోప్ పోటీలకు ఎంపికయ్యారు. 7వ తరగతి చదువుతున్న ఎల్లంగారి జ్యోతి, పామంజి సరిత, 8వ తరగతి చదువుతున్న ఎల్లంగారి కల్పన, వాయిల శాలినిలు రాష్ట్ర స్థాయి జంప్ రోప్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నలుగురు విద్యార్థులు ఈ నెల 27,28 తేదీలలో నంద్యాలలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని పిడి మురళి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాసరావు, రవీంద్రప్రసాద్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

## అల్లూరు తహశీల్దార్‌కు ఘనంగా వీడ్కోలు



**అల్లూరు, జులై 24 ప్రభాతవార్త** అల్లూరు తహశీల్దార్‌గా పనిచేస్తున్న దుర్గేశ్వరరావును కార్యాలయ సిబ్బంది బుధవారం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. సార్వత్రిక ఎన్నికల విధుల లో భాగంగా అల్లూరుకు వచ్చిన తహశీల్దార్ దుర్గేశ్వరరావు ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించారని సిబ్బంది కొనియాడారు. తహశీల్దార్ మాట్లాడుతూ ఆరు నెలల పాటు తనకు సహకరించిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఇన్‌చార్జ్ తహశీల్దార్ నాగలక్ష్మికి అందరు సహకరించాలని సిబ్బందిని కోరారు. డిప్యూటీ తహశీల్దార్ గీత, సీనియర్ అసిస్టెంట్ సుధీర్, విఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రుద్రకోటలో ఎస్‌డబ్ల్యుపిసి షెడ్డును పరిశీలించిన ఎంపిడివో శ్రీధర్



**కావలి రూరల్, జులై 24 ప్రభాతవార్త** కావలి మండలం రుద్రకోట గ్రామ పంచాయతీలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా బుధవారం ఎస్‌డబ్ల్యుపిసి షెడ్‌ను ఎంపిడివో ఎస్.శ్రీధర్, విస్తరణాధికారిణి ఎస్. మహేశ్వరిలు పరిశీలించారు. వర్షాకాలం కావడం వల్ల కొత్తగా మొక్కలు నాటాలని సిబ్బందికి తెలిపారు. చెత్త నుండి సంపద సృష్టించే లాగా ఈ షెడ్‌ను సిద్ధం చేయాలని తగు సూచనలు ఇచ్చారు.

## వ్యవసాయ శాఖ మంత్రిని కలిసిన రాష్ట్ర స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు




**ఉదయగిరి, జులై 24, ప్రభాతవార్త:** వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయ స్వచ్ఛంద సేవా సంస్థల అధ్యక్షులు, పి.వి రమణయ్య సెక్రెటరీ, పీకే ప్రకాష్, రాష్ట్ర స్వచ్ఛంద సేవా సంస్థల సమాఖ్య సలహాదారు, మామిడిపల్లి బాలగంగధర్ తిలక్ గారు, కార్యవర్గ సభ్యులు, వెంకట శ్రీనివాస్ పాల్గొని, స్వచ్ఛంద సేవా సంస్థలు చేస్తున్న సేంద్రియ వ్యవసాయ పద్ధతులను ఆర్గానిక్ ఫార్మింగ్ పద్ధతుల గురించి వివరించి స్వచ్ఛంద సేవా సంస్థలను. ఆర్గానిక్ పద్ధతులు ద్వారా రైతులను, చైతన్యవంతులు, ఎపిఓలను చేయుటకు భాగస్వామ్యం చేయాలని, కోరగా మంత్రిగారు, అంగీకరించడం జరిగినది.

## సంగం హౌసింగ్ ఏఇ ఖరిముల్లా సస్పెండ్



**సంగం జులై 24 ప్రభాతవార్త :** సంగం హౌసింగ్ ఏఈ ఖరిముల్లా ను సస్పెండ్ చేస్తు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలో సిమెంట్, స్టీల్ అక్రమాలపై విచారణ జరిపిన అధికారులు అక్రమాలు జరిగాయని నిర్ధారించి నివేదిక ఇవ్వడంతో జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. 1829 బ్యాగుల సిమెంట్, 17495.40 కేజిల స్టీల్ గల్లంతు అయినట్లు అధికారులు గుర్తించారు. ప్రస్తుతం సంగం ఏఇగా ఇన్చార్జి బాధ్యతలను డిప్యూటి ఇంజనీర్ ముక్తార్ భాషాకి అదికారులు అప్పగించారు.

## ఆంగ్ల ఉపాధ్యాయులకు శిక్షణ



**బుచ్చి జులై 24 ప్రభాతవార్త :** ఆంగ్ల అక్షరాస్యతను ప్రతి ఉపాధ్యాయుడు అలవర్చుకొని తరగతి గదిలో పిల్లలకు సులభంగా ఆంగ్ల బోధించడానికి సన్నద్ధం అవ్వాలని బుచ్చిరెడ్డిపాళెం మండల విద్యాశాఖాధికారులు ఎం. దిలీప్‌కుమార్, పి.వి రత్నం సూచించారు. బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని డిఎల్ఎన్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం 2 నుం డి 5 వతరగతి బోదించే ఆంగ్ల ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో ప్రతి ఒక్కరు గమనించుకోవాలన్నారు. శిక్షణానంతరం పరీక్ష నిర్వహించి ఉపాధ్యాయులకు సర్టిఫికేట్లు ప్రధానం చేశారు. ఈకార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ చైతన్య చక్రవర్తి, వసంత్, సురేఖ, సుధీర్‌కుమార్ వ్యవహారించారు. బుచ్చిరెడ్డిపాళెం ,అల్లూరు, విడవలూరు, ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముత్తుకూరు పంచాయితీ అవినీతిలపై విచారణకు ఆదేశించిన డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్



**ముత్తుకూరు, జులై 24, ప్రభాతవవార్త :** ముత్తుకూరు పంచాయితీలో కోట్ల రూపాయిలు అవినీతి జరిగిందని వాటిపై సమగ్ర విచారణ జరిపి సంబంధిత అధికారులు వైసిపి నాయకులు పై చర్యలు తీసుకోవాలని సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ముత్తుకూరు సర్పంచ్ బూదూరు లక్ష్మి, టిడిపి సీనియర్ నాయకులు ఈదురు రామ్మోహన్ రెడ్డి, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మల్లికార్జున యాదవ్, మైనారిటీ షఫీ ఉల్లాతో కలిసి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌కు ఆయన చాంబర్లో వినతి పత్రం సమర్పించారు. పంచాయితీలో అవినీతి అక్రమాలపై శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆయన దృష్టికి తీసుకొచ్చారు. అధికారులకు ఆదేశాలు ఇస్తానని, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు.

# కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి వేల కోట్లు నిదులు రావడం హర్షనీయం

### ఆనం ప్రసాద్‌రెడ్డి,సూరా శ్రీనివాసులురెడ్డి





**సంగం జులై 24 ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వం వచ్చిన 2 నెల లోనే 15 వేల కోట్లు నిధులు రాష్ట్రానికి తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కిందని తెలుగుదేశం నాయకులు ఆనం ప్రసాద్‌రెడ్డి, సూరా శ్రీనివాసులురెడ్డి. ప్రశంసించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు కేవలం రాష్ట్రానికి 15 వేల కోట్లు (అమరావతిఅభివృద్ధికి )తీసుకొని రావడంతోపాటు పోలవరం పూర్తి చేసేందుకు పూర్తి స్థాయిలో కేంద్రం నుండి నిధులను సమకూర్చే విధంగా హామి ఇప్పించడం అద్భుతమని అన్నా రు. కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలాసీతారామన్ అమరావతి అభి వృద్ధికి నిధులు కేటాయించడం, రాయలసీమ, ఉత్తరాంధ్ర, ప్రకాశం జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజి ,పారిశ్రామికాభివృద్ధికి హైదరాబాద్, బెంగుళూరు పారిశ్రామిక కారిడార్‌లో నోడలకు ప్రత్యేక ప్రాకేజి ప్రకటించడం హర్షించదగ్గ విషయమన్నారు. నీరు, విద్యుత్, రైల్వే, రోడ్లు, ప్రాజక్టులకు ప్రత్యేక నిదులు కేటాయింపు, విభజన చట్టంలో హామిలు అమలు, పూర్వోదయ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక ప్రాకేజి ప్రకటించడం అభినందనీయమని ఆయన ప్రశంసించారు. పోలవరం ,అమరావతి పూర్తి అయితే ఆంధ్రరాష్ట్రం అభివృ ద్ధిలో అగ్రగామి అవుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రధానమంత్రి నరేంద్రమోడికి, కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతా రామన్‌కి, ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడుకి, డిప్యూటి సిఎం పవ న్‌కళ్యాణ్‌కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఆత్మకూరు నియో జకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కావలి ఆర్టీసీ డిపోలో తనిఖీలు నిర్వహించిన ఆర్టీసీ రీజనల్ మేనేజర్




కావలి, జులై 24 ప్రభాతవార్త ఏ సంస్థ అభివృద్ధి సాధించాలన్నా క్రమశిక్షణ ముఖ్యమని జిల్లా ప్రజా రవాణా అధికారి (ఆర్టీసీ రీజనల్ మేనేజర్) జి.విజయరత్నం తెలిపారు. కావలి ఆర్టీసీ డిపోలోని పలు విభాగాలను బుధవారం ఆయన తనిఖీ తంతు నిర్వహించారు. ఆర్టీసీ రీజనల్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టి కావలికి తొలిసారిగా రావడంతో ఆర్టీసీ ఉద్యోగ సంఘ నాయకులు జి.విజయరత్నంను ఘనంగా సత్కరించారు. తనిఖీల అనంతరం డిపో గ్యారేజి ఆవరణంలో నిర్వహించిన ఉత్తమ ఉద్యోగాల సభలో ఆయన పాల్గొన్నారు. అత్యధికంగా ఇంధన పొదపు సాధించిన డ్రైవర్లు బాలకోటయ్య, చెంచయ్యలను ఘనంగా సత్కరించి నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అద్భుత విజయాలు వెనుక రహస్యాలు ఏమి వుండవని కేవలం ఇష్టంతో కష్టపడి పనిచేయడమేనని తెలిపారు. త్వరలో కావలి డిపోకు కొత్త బస్సులు వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు, సూపరింటెండెంట్ (ట్రాఫిక్) యం.రామకృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ మెకానికల్ ఎస్.కె.ఖాజామొహిద్దీన్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డాకారపు రవిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన తహశిల్దార్‌కు రెవెన్యూ సిబ్బంది చిరు సన్మానం



రాపూరు, జూలై24ప్రభాతవార్త ఎన్నికల విధులలో బాగంగా గుంటూరు జిల్లా నుండి రాపూరుకు తహశిల్దార్‌గా బదిలిపై వచ్చి తిరిగిగుంటూరు జిల్లాకు వెలుతున్న తహశిల్దార్ వెంకట స్వామికి బుదవారం రెవెన్యూ సిబ్బంది చిరు సన్మానం చేశారు. రాపూరులోని మండల సమావేశ మందిరంలో డిప్యూటీ తహశిల్దార్‌లు, మండల రెవెన్యూ ఇనస్పెక్టర్, మండల సర్వేయర్‌లుగ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొని తహశిల్దార్‌కు శాలువా కప్పి, పూలమాల వేసి చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలోడిప్యూటీ తహశిల్దార్‌లు సురేఖ, సునీల్ కార్యలయం సీనియర్ సహాయకుడు హరి బాబు, ఆర్ఐ సతీష్, మండల సర్వేయర్ శ్రీనివాసులు, పలువురు గ్రామ రెవెన్యూ అధికారులు కార్యలయం సిబ్బంది వున్నారు.

## చెరువులో అక్రమ పైపు లైనుతో ప్రమాదంలో చెరువుకట్ట



**రాపూరు, జూలై24ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులోని పెద్ద చెరువులో అక్రమంగా పైపు లైను వేయడంతో చెరువు కట్ట ప్రమాదంలోపదే పరిస్థితి వుందని నవాబుపేట గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. నవాబుపేట గ్రామానికి చెందిన కోందరురైతులు వారి భూములలో నిరు పడకపోవడంతో నిమ్మచెట్లకు నీటి కోసం నవాబుపేట గ్రామంలో బోర్లు వేసుకోనిఅక్కడి నుండి సుమారు 3 కిలోమీటర్ల దూరంలో వున్న తోటలలోకి చెరువుకట్టను తెగకోట్టి అక్రమంగా పైపులైనునిర్మాణం చేస్తున్నారని ఇందువల్ల భవిష్యత్తులో నవాబుపేట పంట పోలాలకు నీటి కోరత ఏర్పడటంతో పాటు పెద్దచెరువుకట్ట తెగిపోయే ప్రమాదం వుందని ఈ అక్రమ పైపు లైను విషయంలో అధికారులు స్పందించి ఈ పైపులైనుతోలగించాలని డిమాండ్ చేస్తున్నారు. జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు నవాబుపేట గ్రామస్తులు తెలిపారు.

## 5 పంచాయితీలలో గ్రామ సభలు



**సీతారామపురం జులై 24 ప్రభాతవార్త** పంచాయితీలలో చేయవలసిన అభివృద్ధి పనులు వాటి తీర్మానాలపై చర్చించి సమస్యల పరిష్కారం వైపుప్రణాళికలు సిద్ధం చేసుకునేలా స్థానిక సర్పంచ్‌ల అద్యక్షతన పంచాయితీ కార్యదర్శులు ,మండలంలోని చిన్న నాగంపల్లి, దేవరాజు సూరాయపల్లి, దేవిశెట్టిపల్లి, సింగారెడ్డిపల్లి, బాలయపల్లి, పబ్బులేటిపల్లి పంచాయితీలలో గ్రామసభలు జరిగాయి. గ్రామ సభలలో పంచాయితీలలో చేపట్టవలసిన పనుల గురించి ప్రజల నుండి అభిప్రాయసేకరణ చేసి వాటి తీర్మానాలను గ్రామ సభలో ప్రవేశపెట్టి ఆమోదం తెలిపిన పనుల వివరాలు గ్రామ సభ నిర్వహణ పోటోలను నేషనల్ పంచాయితీ పోర్టర్ల నందు అబ్‌డేట్ చేయడం జరిగిందని పంచాయితీ కార్యదర్శిలు వివరించారు. ముఖ్యంగా ప్రతి ఇంటికి జలజీవన్ మిషన్‌లో భాగంగా త్రాగునీటి కుళాయి సౌకర్యం కల్పిస్తున్నామని కనక్షన్ అవసరమైన వారు సచివాలయంలో ధరఖాస్తు చేసుకోవాలని గ్రామాలలోని ప్రతి ఇంట్లో వ్యక్తి గత మరుగుదొడ్లు తప్పనిసరిగా నేర్మించుకొని వాటిని వినియోగించాలని కోరారు. ఈకార్యక్రమంలో పలువురు సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, ఇతర సిబ్బంది ప్రజలు పాల్గోన్నారు.

## పాఠశాల దశలోనే నైతిక,సామాజిక, జీవిత విలువల్ని నేర్పాలి



**కావలి, జులై 24 ప్రభాతవార్త** పాఠశాల దశలోనే నైతిక, సామాజిక, జీవిత విలువలను నేర్పాలని విశ్రాంత ప్రధానోపాధ్యాయరాలు, ఉమెన్ ఫోర్స్ కన్వీనర్ సి.శారద తెలిపారు. కావలి విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం నైతిక విలువలపై సమావేశం జరిగింది. కావలి ఉమెన్ ఫోర్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్.డి.చౌదరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శారద మాట్లాడారు. మైనర్ బాలురు తప్పుదోవ పట్టకుండా చూడాలన్నారు. అత్యంత విలువైన మానవ జీవితంలో బాల్యం పునాది వంటిదన్నారు. బాల్యంలో తల్లిదండ్రులు ఇంటి వద్ద, ఉపాధ్యాయులు పాఠశాలలో విద్యతో పాటు నైతిక, సామాజిక, జీవిత విలువలను నేర్పాలన్నారు. విద్యార్థులకు పరిపూర్ణ వ్యక్తితత్వం అలవడేందుకు ఉత్తమ మార్గంలో పయనించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ఇటీవల మహిళలపై జరిగిన సంఘటనలను ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ ఫోర్స్ కార్యదర్శి, జమాయితే ఇస్లామి ఇహింద్ సభ్యురాలు ఎస్.కె.ఫాతిమా, నూర్జహాన్, బుస్సా సుమయ్య, పాఠశాల ఉపాధ్యాయులు కళ్యాణి, శ్రీహరి, శ్రీనివాసులరెడ్డి, షరీఫ్, దేవకి, తదితరులు పాల్గొన్నారు.

## మామిడిపూడిలో చేపల చెరువులో విషప్రయోగం



**ముత్తుకూరు, జులై 24, ప్రభాతవార్త :** ముత్తుకూరు మండలంలోని మామిడిపూడి పంచాయితీలో గుర్తు తెలియని వ్యక్తులు తన చేపల గుంటల్లో విష ప్రయోగం చేశారని బాధితుడి కాకి బాబు విలేకరులు తెలిపారు. అప్పు తెచ్చుకొని చాపల గుంటలు చేశామని మంగళవారం రాత్రి విష ప్రయోగం జరిగిందని మూడు లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని బాధ్యతలు తెలిపారు. అనంతరం ముత్తుకూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశామని ఆయన అన్నారు. సంబంధిత అధికారులకు కూడా ఫిర్యాదు చేశామన్నారు.

## బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టలకు ఏర్పాటుకు అధికారుల సన్నాహాలు



**ఆత్మకూరు ,జులై24,ప్రభాతవార్త :** 2018లో అప్పటి టిడిపి ప్రభుత్వంలో ఆత్మకూరు ఇన్‌చార్జ్ ఉన్న ఆనం రామనారాయణరెడ్డి ఆత్మకూరు నియోజకవర్గంలో బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటుకు మంజూరు చేయించగా అప్పటి నుండి ఇప్పటివరకు దానిని ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రారంభించకుండా అలాగే వదిలేయడంతో ఇటీవల ఆనం రామనారాయణరెడ్డి ఈ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు గురించి తెలుసుకొని వెంటనే ప్రారంభించమని బిసి వెల్ఫేర్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. దాంతో బుధవారం జిల్లా బిసి సంక్షేమశాఖ అధికారి వై.వెంకటయ్య, ఆత్మకూరు ఆర్‌డిఒ మధులతలు స్థానిక అధికారులతో కలసి ఆత్మకూరు పట్టణంలో బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేసేందుకు అనువైన భవనం కోసం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రవేటు భవనాలను పరిశీలించారు. ఈకార్యక్రమంలో జిల్లా సహాయ సంక్షేమశాఖాధికారి ఎం.శ్రీదేవి, రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్స్‌పాల్ విజయలక్ష్మి, ఆత్మకూరు టిడిపి నాయకులు చల్లా రవి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కార్గిల్ వీరులకు మద్దతుగా కలిగిరిలో కొవొత్తుల ర్యాలీ



**కలిగిరి, జూలై24, ప్రభాతవార్త;** మన దేశాన్ని శత్రుల బారీనుండి కాపాడుతూ మనలను కంటికి రెప్పలా చూసుకుంటున్న కార్గిల్‌వీరులకు మద్దతుగా కలిగిరిలో బుదవారం కొవ్వొత్తుల ర్యాలీ జరిగింది. ఈ సందర్బంగా ర్యాలీలో పాల్గొన్న ప్రజలు కొవొత్తులతో శాంతిర్యాలీనిర్వహించారు. ఈసందర్బంగా జరిగిన కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాద్యాయ గ్రహీత నందనవనం ప్రబాకర్‌రావు మాటాలడుతూ ఇరుదేశాల ఒప్పందాలనుతూలనాడి పాకిస్తాన్ 1999 వసంవత్సరం మన భూబాగాన్ని ఆక్రమించింది. అయితే మన సైనికులు విరోచితంగా పోరాడి మన బూబాగాన్ని 1999జూలై25 సాదించుకోవడం జరిగింది. ఈ విరోచిత పోరాటంలో527మంది సైనికులు వీరమరణం పొందడమే కాకుండా 1374మంది సైనికులు క్షతగ్రాత్రులైనారన్నారు. మన కార్గిల్‌వీరుల పోరాట పఠిమకుగుర్తుగా ప్రతిసంవత్సరం ఆవరులను విజయగాదలను స్మరించుకుంటూ కొవొత్తున ర్యాలీనిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజ్జంక్రిష్ణారెడ్డి, యూంగ్లే కల్లయ్య, జిర్రాక్రిష్ణారెడ్డి, కొడపల్లి వెంకటేశ్వర్లు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఓడిఎఫ్ ప్లస్ మీద కలిగిరిలో గ్రామ సభలు



**కలిగిరి, జూలై24, ప్రభాతవార్త;** కలిగిరి పంచాయితీ పరిదిలో బుదవారం గ్రామ సభజరిగింది. యంపిడిఓ అద్యక్షతన జరిగినజరిగిన ఈగ్రామసభలో పంచాయీకి సంభందించిన అందరు అధికారులు, శిబ్బంది పాల్గొన్నారు. ఈసందర్బంగా పంచాయితీలోఓడిఎఫ్ ప్లస్ , జలజీవన్ మిషన్ పనితీరుపై పంచాయితీ శిబందితో మాట్లాడడం జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఈ పథకాలు పనితీరు సమీషించిన అదికారి గ్రామాలలో నీటిసమస్యరాకుండా చూడాలని అదికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో కలిగిరి పంచాయితీసర్పంచి రాగిదివ్య కార్యదర్శి చెంచుక్రిష్ణారెడ్డి, అశోక్ ,సిటిజన్స్ పాల్గొన్నారు.